**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.16.11.2017.**

# <u>అన్నయ్య ఇంట్లో నమ్మకంగా ఉంటూ దొంగతనానికి పాల్పడిన తమ్ముడి అరెస్ట్</u>

***అతని వద్దనుండి రూ.1 లక్ష 20 వేలు విలువ చేసే 50 గ్రాముల బంగారం రెండు సెల్ ఫోన్‌లు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసువారు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడం పాత నేరస్తులు, జైలునుండి విడుదల అయిన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ క్రమంలో పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధి, పోరంకి గ్రామంలో తన అన్నయ్య ఇంట్లో దొంగతనానికి పాల్పడిన నిందితుని ది.16.11.17న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు అరెస్టు చేసి, అతని వద్ద నుండి రూ.1 లక్ష 20 వేలు విలువ చేసే 50 గ్రాముల బంగారం మరియు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో..విజయవాడ, పోరంకి గ్రామానికి చెందిన ఉప్పలపాటి శేఖర్ (24) సంవత్సరాలు కూలిపని చేస్తాడు చెడు వ్యసనాలకు అలవాటు పడి ఎక్కువగా త్రాగటం వలన తన భార్య విడాకులు తీసుకొని విడిపోయినది ప్రస్తుతం విజయవాడ, బెగుళూరు వెళ్ళి కూలిపని చేసి జీవిస్తున్నాడు, మూడు నెలల క్రితం బెంగుళూరు కూలిపనుల నిమిత్తం వెళ్ళగా తన తల్లిగారు చనిపోయిన విషయం తెలుసుకుని పోరంకి తన అన్నయ్య వద్దకు వచ్చి ఉండగా తన తల్లి చనిపోయిన విషయం తనకు చెప్పలేదు అని మనసులో పెట్టుకుని ప్రస్తుతం తన వ్యసనాలకు సంపాదించిన సంపాదన సరిపోక ఈ క్రమంలో తన అన్నయ్య వదిన ఇంట్లో లేని సమయంలో ది.25.09.2017వ తేది మధ్యహ్నం సమయంలో తన అన్నయ్య ఇంట్లో గదిలో బీరువాలో ఉన్నటువంటి రెండు సెల్‌ఫోన్‌లు మరియు బంగారపు ఉంగరం, నానుత్రాడును దొంగిలించినాడు. ఈ దొంగిలించిన బంగారు వస్తువును సెల్‌ఫోన్‌లను ఒన్‌టౌన్, శివాలయం వీధిలో గల బంగారు షాపుల వద్ద అమ్ముకుని వాటిద్వారా వచ్చే నగదుతో తన వ్యసనాలను తీర్చు కోవచ్చు అనుకున్నారు.

ఈ నేపథ్యంలో పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో బాదితుడు అయిన తన అన్నయ్య ఉప్పలపాటి శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసువారికి పంపగా సి.సి.ఎస్ పోలీసువారు పాతనేరస్తులు మరియు అనుమానిత వ్యక్తులపైన నిఘాపెట్టగా ఈ క్రమంలో ఒన్‌టౌన్, శివాలయం వీధిలో గల బంగారు షాపుల వద్ద దొంగిలించిన బంగారు నానుత్రాడు, ఉంగరము మరియు సెల్‌కాన్ 4జి, సామ్‌సంగ్ సెలఫోన్‌ను పైనిందితుడు అమ్ముటకు ప్రయత్నిస్తుండగా సి.సి.ఎస్ పోలీసువారికి రాబడిన పక్కా సమాచారం మేరకు ముద్దాయిని ది.16.11.17న అరెస్టు చేసి, అతని వద్దనుండి రూ.1 లక్ష 20 వేలు విలువ చేసే 50 గ్రాముల బంగారం మరియు 2 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --